**తేది: 03.06.2017**

నవనిర్మాణ దీక్షలో భాగంగా రెండవ రోజు ద్రావిడ విశ్వవిద్యాలయంలోని భాషా భవనంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ద్రావిడ విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు ఆచార్య ఇ.సత్యనారాయణ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ... రాష్ట్ర విభజన జరగబోతుందన్న విషయం తెలుసుకుని ప్రజలు చైతన్యవంతులై ఎన్నో నిరసన కార్యక్రమాలు, ధర్నాలు, రాస్తారోకోలు వంటి ఆందోళన కార్యక్రమాలు చేసినప్పటికీ రాష్ట్ర విభజనను అడ్డుకోలేక రాష్ట్ర విభజన జరిగిందన్న బాధతో ఉన్న ప్రజలకు రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు రావడంతో అందరూ సంతోషించారన్నారు. మునుపటి వైభవం రాష్ట్రానికి మరళా వస్తుందనే ఆశ ప్రజల్లో చిగురించిందని అన్నారు. నవ నిర్మాణ దీక్ష కార్యక్రమాలు మన రాష్ట్ర అభివృద్ధి కావడానికి ప్రజల్ని చైతన్యవంతుల్ని చేస్తు రాష్ట్రాభివృద్ధిలో భాగస్వాములు చేయడంలో భాగమన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర విభజన వల్ల జరిగిన నష్టాన్ని అధిగమించడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి చేస్తున్న ప్రయత్నంలో ద్రావిడ విశ్వవిద్యాలయ సిబ్బంది, కుప్పం నియోజకవర్గ ప్రజలు అందరూ భాగస్వాములు కావాలని కోరారు. **కుప్పం కడా ఎస్వో శ్యామ్ ప్రసాద్** మాట్లాడుతూ... రాష్ట్ర విభజన అనంతరం పరిణామాల దృష్ట్యా గౌరవనీయులైన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారి ఆలోచన మేరకు నవనిర్మాణ దీక్ష కార్యక్రమాల్ని రాష్ట్రమంతటా జరుపుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమం ద్వారా రాష్ట్ర విభజన కారణంగా జరిగిన నష్టాలను తెలుసుకుంటూ రాష్ట్రానికి జరిగిన ఆర్థికపరమైన, సామాజికపరమైన లోటును భర్తీ చేసుకోవడానికి మార్గాలను అన్వేషించుకుని అభివృద్ధి వైపు పయనించడానికి మార్గనిర్దేశం చేసుకోవడానికి తీసుకున్న చర్య అని అన్నారు. **రెస్కో ఛైర్మన్ పి.ఎస్.మునిరత్నం** మాట్లాడుతూ... ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సమయంలో దేశంలోని అభివృద్ధి రాష్ట్రాల్లో రెండవ, మూడవ స్థానాల్లో ఉంటూ ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవిభజనతో దేశంలో చివరి స్థానంలో ఉందని, నారా చంద్రబాబునాయుడు గారు తీసుకునే నిర్ణయాలకు మనందరి సహకారం ఉన్నట్లైతే తప్పకుండా అంచెలంచెలుగా ఉన్నత రాష్ట్రల జాబితాలో చేరుతుందని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. 1990 నాటి కుప్పం నియోజకవర్గ పరిస్థితులను ఆనాడు నారా చంద్రబాబునాయుడు గారు ఎమ్మెల్యేగా తీసుకున్న నిర్ణయాలలో భాగంగా ఇంటింటి ఆర్థిక, సామాజిక సర్వేలు జరిపి ప్రతి కుటుంబ అభివృద్ధికి మార్గాలను అన్వేషించి క్రమక్రమంగా కుప్పం నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిన విషయాలను గుర్తు చేశారు. అదేవిధంగా రాష్ట్రాన్ని అంచెలంచెలుగా అభివృద్ధి వైపు నడిపిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. **గుడుపల్లె ఎంపిపి మునిరాజు** మాట్లాడుతూ.... రాష్ట్ర విభజన జరిగే నాటికి రూ.16వేల కోట్ల లోటు బడ్జెట్‌లో ఉన్న రాష్ట్రాన్ని తన ప్రణాళికాబద్ధమైన పాలనతో, సరైన నిర్ణయాలతో ధైర్యంగా రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు అభివృద్ధి చేసి తీరుతారని కొనియాడారు. **ఏఎమ్‌సీ ఛైర్మన్ సత్యేంద్రశేఖర్** మాట్లాడుతూ... ఉమ్మడి రాష్ట్రాన్ని విభజన చేసే సమయంలో ఆర్థికపరమైన అన్ని విషయాల్లో సమన్యాయం చేసివుంటే మనరాష్ట్రానికి ఇంత నష్ట జరిగివుండేది కాదని తెలిపారు. నారా చంద్రబాబునాయుడు గారు రాష్ట్ర విభజన అయిన తరువాత ముఖ్యమంత్రిగా రావడం మన అదృష్టంగా భావించాలని, ఎందుకంటే దేశంలో ప్రస్తుతం అట్టడుగున ఉన్న మన రాష్ట్రాన్ని అభివృద్ధిపథంలో నడిపి అగ్రస్థానంలో నిలపగలిగే శక్తి చంద్రబాబునాయుడుకే ఉందన్నారు.

ఈ కార్యక్రమంలో ద్రావిడ విశ్వవిద్యాలయ డీన్ అకడమిక్ అఫైర్స్ ఆచార్య ఎస్.పెంచులయ్య, బోధన, బోధనేతర సిబ్బంది, ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు నవనిర్మాణ దీక్షా కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగించారు.

ఈ కార్యక్రమంలో ద్రావిడ విశ్వవిద్యాలయ అధికారులతో పాటు కుప్పం ప్రాంత అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.


నవ నిర్మాణ దీక్ష
జూన్ 2 నుండి 8 వరకు
గుడుపల్లి మండలం
మన లక్ష్యం
ప్రతిజ్ఞ బూనుదాం
ప్రగతి సాధిద్దాం
2022
2050




నవ నిర్మాణ దీక్ష


నవ నిర్మాణ దీక్ష

